RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 118 సోమవారం, ఫిబ్రవరి 24 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## యాదగిరిగుట్టలో బంగారు గోపురం
# ఆవిష్కరించిన సీఎం రేవంత్

**యాదాద్రి,ఫిబ్రవరి 23:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు 11.54కి మూలా నక్షత్రం, వృషభ లగ్నం, పుష్కర అంశంలో లక్ష్మీనరసింహ స్వామివారికి స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు ఆలయంలో నేటి నుంచి మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్వర్ణ గోపురాన్ని రేవంత్ ప్రారంభించారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం వారు అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు

వివరాలు 2లో

## 10 కోట్ల మంది రైతులకు నేడు పిఎం కిసాన్ నిధులు

● సుమారు రూ. 22 వేల కోట్లు
విడుదల చేయనున్న ప్రధాని




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23** :బీహార్‌లోని భాగల్పూర్‌లో పిఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా సుమారు పది కోట్ల మంది భూమి ఉన్న రైతులకు 19వ విడతగా రూ. 2000 వంతున సుమారు రూ. 22 వేల కోట్ల నిధులను ప్రధాని సోమవారం విడుదల చేయనున్నారు. 'ఈ నిధుల విడుదల పిఎం కిసాన్ పథకాన్ని ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా అమలు చేస్తుండడానికి ప్రతీక అవుతుంది. దేశవ్యాప్తంగా రైతుల ఆర్థిక సంక్షేమాన్ని పటిష్ఠం చేస్తుంది' అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించినప్పటి నుంచి 18 విడతలుగా దేశంలోని 11 కోట్ల మందికి పైగా భూమి ఉన్న రైతుల కుటుంబాలకు ఇంత వరకు రూ. 3.46 లక్షల కోట్లకు పైగా నిధులు పంపిణీ చేశారు. పిఎం కిసాన్ పథకం ప్రపంచంలోని అతిపెద్ద డిబిటి పథకాల్లో ఒకటి.



## ఎస్ఎల్‌బిసిలో కొనసాగుతున్న
# సహాయక చర్యలు

**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 23 :** జాతీయ ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలతో సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు కొనసాగుతు న్నాయి. రెండు బృందాలతో రెస్క్యూ టీం సభ్యులు

వివరాలు 2లో

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా
# జాబ్ క్యాలెండర్

● ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్‌లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ రిక్రూట్మెంట్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఆదివారం ప్రజా భవన్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిప్యూటీ సీఎం కలిసిన సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. రామగుం డంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని 100 శాతం జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల డిప్యూటీ సీఎంకు అసిస్టెంట్



ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు.జెన్‌కోలో అక్టోబర్ 2024 లో ఇచ్చిన ఎఇ నుంచి ఎడిఇ పదోన్నతులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని, టీజీ ట్రాన్స్‌కో, డిస్కం కంపెనీల్లో నియామకాలు పదోన్నతుల అంశాలను వారు

వివరాలు 2లో



## రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు
# గ్రీన్ సిగ్నల్

● మార్చి 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
● విధివిధానాలు ప్రకటించిన టీజీబీసీఎల్

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో

## త్వరలో బాధ్యతలు చేపట్టనున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్జీ, మీనాక్షి నటరాజన్

● ఇప్పటికే పార్టీ పరిస్థితిపై ఆరా..!
● కేడర్‌లో భరోసా నింపడానికి కసరత్తు
● మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్-చార్జ్జీల
● పనితీరుపై సమాచారాన్ని సేకరించిన మీనాక్షి
● త్వరలోనే జిల్లాల వారీగా సమీక్షలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్జీ, మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్ త్వరలో బాధ్యతలను చేపట్టనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లోపే మూడో ఇన్‌చార్జ్జీగా మీనాక్షి నటరాజన్ తన మార్క్‌ను చూపించబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ముందున్న

వివరాలు 2లో

## భారత్ ఘన విజయం



దుబాయ్ వేదికగా జరిగిన దాయాదుల పోరులో టీమిండియా ఘన విజయం సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించించింది. 2017 నాటి ఫైనల్లో పాక్ చేతిలో ఎదురైన పరాభావానికి ప్రతీకారం తీర్పుచుకుంది. చాన్నాళ్ల తరావత కింగ్ కోహ్లీ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. తన కెరీర్‌లో 51వ సెంచరీ సాధించాడు. కోహ్లీకి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. తాజా గెలుపుతో భారత్ సెమీస్ అవకాశాలు ఖరారయ్యాయి.

## భారత్‌లో 7 ప్రాజెక్టులకు
# యుఎస్ ఎయిడ్ నిధులు

● అవి 'వోటర్ల సంఖ్య పెంపుదల'తో సంబంధం లేనివి
● ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23 :** భారతీయ ఎన్నికలపై ప్రభావంలో యుఎస్ ఎయిడ్ పాత్ర ఉందనే ఆరోపణలతో రాజకీయ వివాదం రేగుతున్న నేపథ్యంలో ఆ సంస్థ 202324లో 750 మిలియన్ డాలర్ల విలువ మేరకు ఏడు ప్రాజెక్టులకు నిధులు సమకూ ర్చిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. 202324కు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం, 'ప్రస్తుతం భారత ప్రభుత్వంతో భాగస్వామ్యంలో యుఎస్ ఎయిడ్ మొత్తం 750 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో ఏడు ప్రాజెక్టులను అమలు చేస్తోంది'. 202324 ఆర్థిక సంవత్సరం కోసం ఏడు ప్రాజెక్టుల కింద యుఎస్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ ఎయిడ్) మొత్తం రూ. 97 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 825 కోట్లు) మేరకు బాధ్యత తీసుకుందని ఆ నివేదిక తెలియజేసింది.ద్వైపాక్షిక ఆర్థిక సహాయ పథకాలకు సంబంధించిన నోడల్ విభాగమైన ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఆ నివేదికలో 202324లో నిధులు సమకూర్చిన ప్రాజెక్టుల వివరాలు కూడా పంచుకున్నది. ఆ సంవత్సరం వోటర్ల సంఖ్య పెంపుదల కోసం ఏవిధమైన నిధులూ సమకూర్చలేదు. కానీ వ్యవసాయ, ఆహార భద్రత కార్యక్రమం, నీరు, పారిశుద్ధం, హైజీన్ (వాష్), పునర్వినియోగ ఇంధన శక్తి, విపత్తు నిర్వహణ, ఆరోగ్య రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ (ప్రభుత్వ సామర్థ్ విభాగం) తాము 'వోటర్ల సంఖ్య' పెంపుదల కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల గ్రాంట్‌ను రద్దు చేశామని ప్రకటించిన తరువాత ఈ నెల ప్రథమార్ధంలో రాజకీయ వివాదం రేగింది.



## తెలంగాణ ఎండోమెంట్
# భూములు వేరే రాష్ట్రాల్లో...?

● 4 రాష్ట్రాల్లో సుమారుగా 6 వేల ఎకరాల భూములు
● దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదు
● త్వరలో ఆయా భూముల్లో సోలార్ ఫలకలు
● ఆలయాల భూముల రక్షణ కోసం దేవాదాయ శాఖ పకడ్బందీ చర్యలు
● భూములకు జియోట్యాగింగ్, టాస్క్‌ఫోర్స్ టీంల ఏర్పాటు

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితో పాటు వాటి పరిధిలోని భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడంతోపాటు జియోట్యా గింగ్ చేపడుతోంది.

వివరాలు 2లో

# ఆర్థిక సాయం చేసిన గౌడ సంఘం



**మనప్రజాప్రతినిధి//భూంపల్లి:**భూంపల్లి గ్రామానికి చెందిన అతికం భాను గౌడ్ రోడ్ ప్రమాదం లో గాయపడి, వాళ్ళ అమ్మ ఇటీవలి కాలంలో అనారోగ్యం పాలై మృతి చెందడం తో, వాళ్ళ కుటుంబానికి గౌడ సంఘ సభ్యుల యువకుల సహకారం తో 30.000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందచేయడం జరిగింది..గౌడ్ సంగం వారు సహాయం చేసినారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 23 ఫిబ్రవరి :**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని తెనుగువాండ్లపల్లె పాడిరైతు గొడుగు రాజమల్లయ్య-లక్ష్మీ కూతురు రవళి వివాహానికి పుస్తేమట్టెలు అందజేసిన కరీంనగర్ డెయిరీ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా గుర్రం సతీష్ రెడ్డి మాట్లాడుతు కరీంనగర్ డెయిరీ రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తే మట్టెలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు ఏం. బాలమల్లు,కార్యదర్శి నవీన్, రెట్కతులు తదితరులు పాల్గొన్నారు.

# బజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జల బృందమ్మ...





**మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి:**మహాశివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా స్వామివారి ద్వజారోహణం ఘనంగా నిర్వహించారు శ్రీకాళహస్తి స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా స్వామివారి ద్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొజ్జల బృందమ్మ పాల్గొన్నారు బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ శ్రీ కాళహస్తిలో ఎన్నడూ లేని విధంగా కన్నీ విని ఎరుగని రీతిలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లు చేశామని భక్తులందరికీ 30 నిముషాలలో స్వామివారి దర్శనం జరిగే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు.

# ముఖ్యమంత్రి కి ఆత్మీయ స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి



**మనప్రజాప్రతినిధి//రేణిగుంట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న నేపథ్యంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిఆత్మీయ స్వాగతం పలికారు. అలాగే తిరుపతి పర్యట న ముగించుకొని నెల్లూరు బయలు దేరిన సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాలర్స్ దివాకర్ రెడ్డి తో పాటు స్థానిక నేతలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, జిల్లా అధికారులు, సీఎం చంద్రబాబు కలిసిన వారిలో ఉన్నారు.

# మంత్రి ప్రెస్ మీట్




**మనప్రజాప్రతి నిధి//అదిలాబాద్:**అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ కరీంనగర్ పట్ట బద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కరీంనగర్ డిసిసి ఆఫీస్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# కొమురవెల్లి మల్లన్నను సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న







**మనప్రజాప్రతినిధి//కొమరవెల్లి:**సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి నీ సతీ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే జనగామ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నానని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**జనగామ జిల్లా కేంద్ర 15 వ వార్డు నిరుపేద కుర్మ సామాజిక వర్గ కుటుంబానికి 1,25,000.రూ. ఎల్ఓ సి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార**





**మనప్రజాప్రతినిధి//జనగామ:** జనగామ జిల్లా కేంద్రంలోని 15వ వార్డునిరుపేద కురుమ సామాజిక వర్గానికి చెందిన రాచమల్ల మహేందర్ దురదృష్టవశాత్తు కుడి కాలు తీసివేయడం జరిగింది. కృత్రిమ కాలు ఏర్పాటుకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లక్ష ఇరవై ఐదు వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని వారి కుటుంబసభ్యులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యు లు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఫండ్ మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్, 15వవార్డు అధ్యక్షుడు గిరి, వార్డు మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన చేపలు విక్రయిస్తున్న వ్యాపారులు

**ప్రజల ప్రాణాలతో చెలగాటం, చోద్యం చూస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు**





**సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లో వైరస్ సోకిందో లేక చెరువులో నీరు కలుషితం అయ్యిందో చెరువులో చేపలు చనిపోయాయి, కోళ్ళకు బర్డ్ ఫ్లూ సోకి చనిపోవడం, చికెన్ షాపులు మూతపడడం తో మాంసాహారం తినడానికి అలవాటు పడిన ప్రజలు కనీసం చేపలైనా తిందామ నుకుని కొంటారని గ్రహించిన అక్రమార్కులు వైరస్ సోకి చని పోయిన చేపలను మార్కెట్ లో అమ్ముతూ సొమ్ము చేసుకుంటు న్నారు. ప్రజలు రోగాల బారిన పడిన చేపలు కొని తినడం వల్ల అనారోగ్యం పాలౌతారని అటు చేపల వ్యాపారులు కానీ ఇటు ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు, నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు వైరస్ సోకి చనిపోయిన చేపల అక్రమ వ్యాపారం చేసేవారిని కట్టడి చేసి ప్ర జలను రక్షించాలని ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరుతున్నారు.

# వివాహ వేడుకల్లో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం




**మనప్రజాప్రతినిధి//రేణిగుంట:**యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనుటకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు సాదర స్వాగతం పలికారు తూకివాకం సమీపంలోని ఆర్విఆర్ కళ్యాణం మండపం నందు యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనుటకు ఉ.1135 గం. లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు సాదర స్వాగతం లభించింది. డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, పలమనేరు, చంద్రగిరి, సత్యవేడు, నగరి, గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి వెంకట ముని ప్రసాద్(నాని), కోనేటి ఆదిమూలం, భాను ప్రకాష్, డా. వి.యం థామస్, టీటీడీ బోర్డు సభ్యులు శాంతారాం, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. విమానాశ్రయం వెలుపల ముఖ్యమంత్రి ప్రజలకు, అభిమానులకు అభివాదం చేసి అర్జీలు స్వీకరించారుఅనంతరం ముఖ్యమంత్రి ఆర్విఆర్ కళ్యాణ మండపం కు రేణిగుంట విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్...



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**తిరుపతిలో నేడు గ్రూప్ 2 ఎగ్జామినేషన్స్ జరుగు పలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని పోలీసులకు మరియు విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు ఎగ్జామినేషన్ కు హాజరు అవుతున్న విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎగ్జామినేషన్ హాల్ కు పంపించమని సిబ్బందిని ఆదేశించారు. క్యూలైన్లు సక్రమంగా మెయింటైన్ చేయమని బందోబస్తులో ఉన్న సిబ్బందిని ఆదేశించినారు. ఎగ్జామ్స్ అయింతవరకు బందోబస్తు లో నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. ఎగ్జామ్ హాల్ లోపలికి వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాప్ లు మరియు ఎలక్ట్రానిక్స్ సంబంధపడిన షాప్స్ మొదలుగునవి మూసి వేయించాం అని తెలిపారు. విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎగ్జామ్ వ్రాసేందుకు వస్తున్న అభ్యర్థులకు ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ కంగ్రాట్స్ చెప్పారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంలో ఈరోజు ఏర్పేడు మండలం నచ్చునేరి గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకట ముని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచా యతీ సెక్రటరీ వెంకట ముని మాట్లాడుతూ వ్యర్థాల సేకరణ గురించి ప్రతి మహిళకు అవగాహన కల్పించడం జరిగింది. వాతావరణం కాలుష్యం నివారించు టకు ప్రతి ఒక్కరూ వ్యర్థాలు నిర్వహణలో భాగస్వాములు కావాలి గ్రామ ప్రజలందరూ కూడా చెత్తను రోడ్డు పైన గాని మురుగునీటి కాలువలో గాని వేయరాదు. చెత్తను కాల్చి వేయకూడదని ఆయన వివరించారు. అలా చేసిన ఎడల చట్ట ప్రకారం నిషిద్ధమని గ్రామపంచాయతీ వారు జరిమానా విధిస్తారని ఆయన తెలియజేశారు. ప్రతి ఇంట్లోని చెత్తను తడి చెత్తగాను పొడి చెత్తగా ను చేసి ప్రమాదకర వ్యర్థాలను విడివిడిగా వేరు చేసి నియమించబడిన గ్రీన్ అంబాసిడర్ లకు అంద చేయాలని ఆయన ప్రతి మహిళను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జై చంద్రారెడ్డి. సుధాకర్. గురవయ్య. గ్రీన్ అంబాసిడర్ శివ గ్రామంలో మహిళలు అందరూ పాల్గొన్నారు


# కొమరవెల్లిలో బ్రహ్మోత్సవాలు ఘనంగా

**శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను, టెంపుల్ ఆవరణను పరిశీలిన**



**మనప్రజాప్రతినిధి//కొమరవెల్లి:**కొమరవెల్లి పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ భద్రతలో భాగంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ఆరవ ఆదివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ బి అనురాధ పోలీస్ అధికారులు,సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, మరియు సీసీ కెమెరాల ద్వారా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ప్రశాంతంగా దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి రావాలని తెలిపారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎన్.బి.ఎం.ఐ నాయకులు




**మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక మేడ్చల్ :**రవీంద్ర నాయక్ కాలనీకి చెందిన కీర్తిశేషులు శ్రీ లక్ష్మణ్ నాయక్ , శ్రీమతి రామావత్ శారద కుమార్తె రామావత్ శ్వేత విష్ణువర్ధన్ గార్ల వివాహ వేడుకలు చంద్రాయన్ గుట్టలోని బండ్లగూడలో ఓ ఆర్ ప్యాలెస్ కల్యాణ మండపం లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ బంజారా మిషన్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ నాయక్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సలహాదారులు రవి రాజ్ రాథోడ్, మురళి నాయక్, మల్కాజ్గిరి శాసనసభ కంటెస్టెడ్ క్యాండిడేట్ శంకర్ నాయక్, రామావత్ భరత్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న చింటు..



**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం:** రేణిగుంట లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ధ్యాన పీఠమును దర్శించుకున్నా చింటు భారీ సంఖ్యలో తరలివచ్చిన యువత వీరికి ఆలయ పీఠాధిపతి మూర్తి స్వామి ప్రత్యేక పూజలను అందించి అమ్మవారి దర్శనాన్ని ప్రసాదించారు అమ్మవారి దర్శనం అనుగ్రహం కొరకు అలాగే మూర్తి స్వామి యొక్క ఆశీర్వాదాలు పొందేందుకు విచ్చేసిన చింటూ అమ్మవారి దర్శనానికి ఆలయానికి విచ్చేసిన చింటూ కు భారీగా తరలివచ్చిన ప్రతి యొక్క యువతకు అమ్మ అనుగ్రహం పొంది అంత మంచే జరగాలని మూర్తి స్వామి ఈ శుభ సందర్భంగా తెలిపారు.

## ఎలక్ట్రీషన్ బాసం రాజుశెట్టిని పరామర్శించిన ప్రముఖ సంఘాసేవకూడా పరంజ్యోతి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 23:** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేగుంట గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ బాసం రాజశెట్టి ని మిత్రుడు, ప్రముఖ సంఘసేవకులు అయిత పరంజ్యోతి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పరం జ్యోతితో పాటు సొసైటీ డైరెక్టర్ రఘురాములు, సుధాకర్,రామలింగం,కార్తీక్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 23:**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో గురుకుల ప్రవేశ పరీక్ష కై ఎస్టి గురుకుల క్రీడా పాఠశాల , ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు, విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటల నుంచి కేంద్రాలకు తరలివచ్చారు, వారికి ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పరిశీలించిన అనంతరం కేంద్రాలకు అనుమతించారు, పరీక్ష కేంద్రాల వద్ద చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఏడవ వార్షికోత్సవం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 23,:** చేగుంట మండలం చందాయి పేట్ గ్రామంలో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఏడవ వార్షికోత్సవం యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాదవల కులదైవమైన మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ప్రతి ఏటా మాఘమాసం ముందర పండుగ జ జరుపుకుంటా మని తెలియజేశారు. ఉదయం నుండి మల్లన్న ఆలయంలో హెూమం ప్రత్యేక పూజలు, నిర్వహించి, గంగకు పోవడం జరుగుతుందని, సాయంత్రం గ్రామంలో ఉన్న యాదవ్ ల ప్రతి ఇంటి నుండి స్వామి వారికి గంపలు, బోనాలు, ఒగ్గు కళాకారుల చేత నృత్య ప్రదర్శనతో గుడి వద్దకు చేరుకొని స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారి అనుగ్రహం పొందడం జరుగుతుందని ఆలయ నిర్వాణ కార్యకర్తలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు,నిర్వహణ కార్యకర్తలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ బసవరావు నియామకం హర్షనీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా:** మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధు లు బోధించిన ప్రొఫెసర్ వెంకట బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్ లర్ గా నియామకం కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమల నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రొఫెసర్ బసవరావును ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సారధ్యం



వహించే ఉప్పల్ నియోజకవర్గం లో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సర్ బాధ్యతలు నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధిలో ప్రొఫెసర్ బసవరావు సూచనలు సలహాలతో ముందుకు వెళ్లే వారమని గుర్తు చేసుకున్నారు. తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు వైస్ ఛాన్సర్ బసవరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్, తిరుమలానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, అమర్, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్..?

### పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..? అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మం, తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం




ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జూడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ ఐ ఫిబ్రవరి 6, 2025 న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు తీర్చే వ్యక్తి ఊట్కూరు నరేందర్ రెడ్డి

### పట్టభద్రులందరూ ఊట్కూరు నరేందర్ రెడ్డిని గెలిపించండి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ :**ఇల్లంతకుంట మండల కేంద్రం లోని ఆర్యవైశ్య భవన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మానకొండూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు, రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో కి విస్తృతంగా చేరవేయాలని అన్నారు. నరేందర్ రెడ్డి 5000 మందికి ఉద్యోగాలు ఇచ్చాడని నరేందర్ రెడ్డి లాంటి నాయకుడు గెలిస్తే నిరుద్యోగులకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి రమణా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల వెంకట్, అంతగిరి వినయ్, ఏ.ఎం.సిడైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు,మాజీసర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజిల్ ఒంటిపై పోసుకొని అక్కడికక్కడే మృతి

### మృతుల్లో ఒక ఆడ ఒక మగ

**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుక్కునూరు పల్లి మండల్ :**రాజీవ్ రహదారి పక్కన తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి సుమారు 11 గంటల 45 నిమిషాలకు ఒక ఆడ ఒక మగ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చోటుచేసుకుంది. కుక్కునూరు పల్లె ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట సాయి విద్యానగర్కు చెందిన శిరోధర్ లక్ష్మి వయసు 55, రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ ఆదర్శనగర్ కి చెందిన శ్రీధర్ 45 శనివారం అర్ధరాత్రి తిమ్మారెడ్డి పల్లె హెూటల్స్ వద్ద రాజీదారి పక్కన ఒంటిపై కిరోషన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.




అక్కడ గమనించిన స్థానికులు మంటలు ఆర్పి వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ లక్ష్మి సంఘటన స్థలములను మృతి చెందగా 80% కాలిన గాయాలతో ఉన్న శ్రీధర్ ను టోల్ ప్లాజా అంబులెన్స్ సిబ్బంది సిద్దిపేట ప్రభుత్వ దావకాలలో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనారోగ్య కారణాల వల్లనే లక్ష్మి శ్రీధర్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు, ఇద్దరు ఒకేసారి ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాల గురించి పోలీసులు విచారణ చేస్తున్నామన్నారు, కుకునూరు పల్లి ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తా అన్నారు, మృతులను పోస్టుమార్టం సిద్దిపేట ప్రభుత్వ దావఖానకు తరలించారు.

## కరీంనగర్ ఎం ఎల్ సి జోన్ స్థాయి సమావేశం



**మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:** కరీంనగర్ ఎం ఎల్ సి జోన్ స్థాయి సమావేశం ఉపాధ్యాయుల ఎం ఎల్ సి కరీంనగర్ జోన్ లో అశోక్ కుమార్ ను గెలిపించాలి అని జహీరాబాద్ లో బైక్ ర్యాలీ తీసి భవన్ పబ్లిక్ స్కూల్స్ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ఎం ఎల్ సి అభ్యర్థి అశోక్ కుమార్ గారి సతీమణి గీత మాలిని ,సంగారెడ్డి యుటిఎఫ్ అధ్యక్షులు అశోక్ సార్ ,, జిల్లా సెక్రటరీ సాయిలు సార్,, అదేవిదంగా టి పి. టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్,, ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి,,, మరియు సభ్యులు పాల్గొన్నారు.

## నైనిషా జన్మదిన వేడుకల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట//ప్రజాప్రతినిధి:**తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మనవరాలి నైనిషా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మరియు తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మధుసూదన్ రెడ్డి,స్వామి సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణ - ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల, ఫిబ్రవరి23 :** నియోజకవర్గంలో టీడీపీ దినదినాభివృద్ధి చెందుతుందని, ప్రజాదరణతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో 31, 32 వార్డులతో పాటు మండల పరిధిలోని తోటవారి పా లెం దండయ్య కాలనీకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. నియోజకవర్గంలో ప్రతి ప్రాంతానికీ సంక్షేమాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందజేస్తామని చెప్పారు. పార్టీలో చేరికలతో నూతన ఉత్సాహం కలు గుతుందని చెప్పారు. స్వేచ్ఛ వాతావరణాన్ని ప్రజలకు అందించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసిలో కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

11 కిలో మీటర్ల వరకు ట్రైన్ లో వెళ్లారు. అక్కడి నుంచి 14 కిలో మీటరు మైలు రాయి వరకు నడుచుకుంటూ వెళ్లారు. ఎక్కువగా బురద ఉండడంతో ముందుకు వెళ్లడానికి వీలు లేకుం డా ఉంది. టన్నెల్ బోరింగ్ మిషన్ లో ఇరువైపుల బురద ఉండ డంతో నీళ్లు తొడడం కష్టంగా ఉందన్నారు. ప్రమాదం జరిగిన ప్పుడు టన్నెల్ బోరింగ్ మిషన్ 80 మీటర్లు వెనకకు జరిగిందని అధికారులు వెల్లడించారు. నీటి, బురద తోడే వరకు చిక్కుకు న్నారని బయటకు తీసే పరిస్థితి లేదన్నారు. సహాయక చర్యల్లో 150 మంది రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారని అధికారులు వెల్లడించారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ క్యాలెండర్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అసిస్టెంట్ ఇంజనీర్ల విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం స్పందిస్తూ ఇటీవల ఇచ్చిన పదోన్నతుల గురించి త్వరలో ఉత్తర్వులు వచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులంతా తెలంగాణలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా తీవ్రంగా శ్రమించాలని, విద్యుత్ సంస్థలో ఉద్యోగం సేవా భావనతో కూడినదని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఏఈలు యాదగిరి, సమీర్, పిల్లి రాజు, అనిల్ రెడ్డి, నాగరాజు, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది ఐపీఎస్ అధికారుల బదిలీ !




**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణలో ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్,హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్,సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా గజారావు భూపాల్,సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్,గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్,సీఐడీ ఏడీసీగా రామ్‌రెడ్డి, ఇంటలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్,హైదరాబాద్ ఎస్పీ డీసీపీగా చైతన్య కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు.

## అతిశీ అరుదైన ఘనత.. తొలి మహిళగా కీలక పదవి

న్యూఢిల్లీ: ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని చిత్తు చేసి భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 26 ఏళ్ల తర్వాత దేశ రాజధానిలో కాషాయ పార్టీ విజయం సాధించగా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. కాగా, ఆమెను ధీటుగా ఎదురుకునేందుకు ప్రతిపక్ష నాయకురాలి బాధ్యతలను ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ సిఎం అతిశీ సింగ్‌కు అప్పగించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా తదితర సీనియర్ నేతలు అంతా ఓటమిపాలైనప్పటికీ.. అతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గంలో విజయం సాధించారు. ఆదివారం జరిగిన పార్టీ శాసనపక్ష సమావేశంలో ఆప్ ఎమ్మెల్యేలు అతిశీని ప్రతిపక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా అతిశీ నిలిచారు. ఈ సందర్భంగా అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు తమకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని.. ప్రజా తీర్పును గౌరవిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా అధికార బీజేపీ వైఫల్యాలను ఎండగడతామని ఆమె పేర్కొన్నారు. కాగా, సోమవారం నుంచి ఢిల్లీ అసెంబ్లీ తొలి సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో గెలిచిన ఎమ్మెల్యేలతో స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

## యాదగిరిగుట్టలో బంగారు గోపురం ఆవిష్కరించిన సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వామనామలై పీఠాధిపతి సూచనల మేరకు సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. **మామూలు గోపురం కాదు:** స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు. దీనికి పూర్తిగా బంగారంతో తాపడం చేశారు. ఇందుకు 68 కేజీల బంగారాన్ని వాడారు. ఇందుకు రూ.3.90 కోట్లు ఖర్చు అయ్యింది. అలాగే.. గోల్డ్ ప్లేట్ తయారీ, ఏర్పాటు కోసం మరో రూ.8 కోట్లు అయిపోయాయి. చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ఈ పని చేసింది.యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్మించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ.. బంగారు విమాన గోపురాన్ని అప్పటికి ఏర్పాటు చెయ్యలేదు. 2021 నాటికి గోపురానికి తాపడం చెయ్యడానికి 125 కేజీల బంగారం అవసరం అని అప్పటి ప్రభుత్వం అనుకుంది. కానీ ఈ అంచనాలు దాదాపు డబుల్ ఉన్నట్లైంది. ఇప్పుడు 68 కేజీలతోనే తాపడం పూర్తైంది. ఏది ఏమైనా ఈ బంగారు గోపురం అయ్యే వరకూ.. భక్తుల్లో కొంత అసంతృప్తి అలాగే ఉండిపోయింది. ఇప్పుడు స్వర్ణ గోపురం కారణంగా.. యాదగిరి గుట్టను చూస్తే.. తిరుమల శ్రీవారి ఆలయాన్ని చూసినట్లే ఉంది అంటున్నారు.గత ప్రభుత్వం మొదలుపెట్టిన పనులను చకచకా పూర్తి చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జోరుగానే ఉంటోంది. మార్చి 1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరి గుట్టలో జరుగుతాయి. ఆలోపే ఈ స్వర్ణ గోపురం పనులు పూర్తవ్వడం మంచి పరిణామం. అందువల్ల ఇకపై ఈ ఆలయానికి వెళ్లేవారికి.. సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతి కలగడం ఖాయం

## రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సరఫరా దారుల నుంచి దరఖా స్తులను మార్చి 15 వరకు స్వీకరిస్తున్నట్టు వెల్లడించింది. ఇందుకు సంబంధించి విధివిధానాలను ప్రకటించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం ఇవ్వనున్నారు నాణ్యత, ప్రమాణాలపై సెల్ సర్టిఫికేషన్ సమర్పించాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సేల్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ తెలిపింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజులపాటు అన్‌లైన్‌లో పెట్టనున్నారు. వాటిపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే రిజిస్టర్ కాబడి సరఫరా చేస్తున్న కంపెనీలు మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తుల ను అమ్ముకోవడానికి గతంలోనే టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ వాటిపై పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం విధితమే.

## తెలంగాణ ఎండోమెంట్ భూములు వేరే రాష్ట్రాల్లో..?

(మొదటి పేజీ తరువాయి)

అయితే, భూములు తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో దేవాదాయ శాఖ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే దీనిపై ఆ శాఖ అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపారు.అందులో 25 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలోఉన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో భూములు యథేచ్ఛగా ఆక్రమణకు గురయ్యాయి. ఇందులో భాగంగానే భూములను జియో ట్యాగింగ్ చేస్తూనే మరోవైపు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి జిల్లాకు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రస్థాయిలో భూములపై అవగాహన ఉన్నవారితో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో, జిల్లాలో రెండు వేర్వేరుగా ఈ టీమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.**ఏపి, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల పరిధిలో తెలంగాణ ఎండోమెంట్ భూములు...** ఇప్పటికే మనరాష్ట్రంతో పాటు వేరే రాష్ట్రాల్లోనూ తెలంగాణ దేవాదాయ శాఖకు చెందిన భూములు భారీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాల భూమి ఉండగా, అందులో 25 వేల ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు దేవాదాయ శాఖ గుర్తించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్లుగా ఆ శాఖ అధికారులు నివేదిక రూపొందించారు. ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల పరిధిలో తెలంగాణ దేవాదాయ శాఖకు సంబంధించిన 6 వేల ఎకరాల భూములు ఉన్నట్లు ఎండోమెంట్ రికార్డుల్లో నమోదయ్యింది. ఈ 6 వేల ఎకరాల్లోనూ 3 వేల ఎకరాలకు పైగా భూములు మఠాలకు సంబంధించినవని. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి 1,052.07 ఎకరాల భూమి ఉంది.ఈ భూములు ఎపిలోని గుంటూరు, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో ఉన్నాయని దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. జనగామ జిల్లా లింగాల ఘన్‌పూర్‌లోని రామచంద్రస్వామి ఆలయానికి 12.19 ఎకరాల భూమి ఉండగా అది ఎపిలోని గుంటూరు జిల్లా వట్టి చెరుకు మండలం కొర్నెపాడు గ్రామంలో ఉన్నట్లు ఎండోమెంట్ రికార్డుల్లో ఉంది. వరంగల్ పరిధిలోని రంగశాయిపేట సీతారామచంద్రస్వామి ఆలయానికి 8 ఎకరాల భూమి ఉండగా ఆ భూమి ఎపిలోని కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో ఉన్నట్లు తేలింది. మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ బాల బ్రహ్మేశ్వరస్వామి అన్నదాన సత్రానికి 20.17 ఎకరాలు ఉండగా ఆ భూములు ఎపిలోని కర్నూల్ జిల్లా జి.సింగవరం పరిధి కల్లూరు గ్రామంలో ఉన్నట్లుగా దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదయ్యింది.**సీతారాంభాగ్ సీతారామచంద్రస్వామి భూములు మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో..** నారాయణపేట జిల్లా నేరేడ్గం మండలం మగనూరులోని సిద్ధిలింగేశ్వరస్వామి ఆలయానికి 1,137 ఎకరాల దేవాదాయ భూమి ఉండగా ఆ భూమి కర్ణాటక రాష్ట్రంలో ఉంది. ఆదిలాబాద్ శ్రీరామచంద్ర గోపాల కృష్ణమఠానికి మ్నొత్తం 1,280.38 ఎకరాల భూమి ఉండగా ఆ భూమి మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఖేలాపూర్ తాలుకా గోష్మి గ్రామంలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదయ్యింది. హైదరాబాద్ ఆసిఫ్‌నగర్ మల్లేపల్లిలోని



సీతారాంభాగ్ సీతారామచంద్రస్వామి ఆలయానికి 2,492.17 ఎకరాల దేవాదాయ భూమి ఉండగా అది కూడా మహారాష్ట్రలోని అమరావతి, రాజస్థాన్ రాష్ట్రం పుష్కర్లో ఉన్నట్టు రికార్డుల్లో గుర్తించారు. నాలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ఎండోమెంట్‌కు 6,018 వేల ఎకరాల భూమి ఉండగా, ఒక్క మహారాష్ట్రలోనే 3,709.55 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత కర్ణాటకలో 1,137 ఎకరాలు, ఎపిలో 1,092.43 ఎకరాల భూమి ఉన్నట్లు తేలింది.**సరిహద్దులు, నక్షలు లేవు..** అయితే ఈ భూములకు సరైన సరిహద్దులు, నక్ష వంటివి లేవు. దీంతో చాలా వరకు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ భూములను ఎలా స్వాధీనం చేసుకోవాలన్న దానిపై ప్రభుత్వం

## త్వరలో బాధ్యతలు చేపట్టనున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, మీనాక్షి నటరాజన్

(మొదటి పేజీ తరువాయి)

పలు సవాళ్లను ఎదుర్కొవడానికి వ్యూహాలను రూపొందిస్తున్న ట్టుగా తెలిసింది. అందులో భాగంగా రాష్ట్రంలోని కాంగ్రెస్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆమె ఆరా తీసినట్టుగా తెలిసింది. ఎమ్మెల్యేలు, మంత్రులు, కేడర్‌ల మధ్య మనస్పర్ధల గురించి పలువురు సీనియర్‌లను ఆమె అడిగి తెలుసుకున్నట్టుగా సమాచారం. నియోజకవర్గాల వారీగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి, రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాల గురించి ఆమె కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఆమె రాహుల్‌గాంధీ టీంలో ముఖ్యమైన నేతగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికే పలువురి పనితీరుపైఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ప్రస్తుతం పలు నియోజకవర్గాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరించడంతో పాటు అందరినీ సమన్వయం చేసుకొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయతీరాలవైపు తీసుకెళ్లేలా చూడాలని రాహుల్‌గాంధీ ఆమెకు సూచించినట్టుగా తెలిసింది. ఏఐసిసి స్థాయిలో పనిచేసిన, రాహుల్ కోటరీలో కీలక వ్యక్తిగా పేరొందిన మీనాక్షి పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు చేపడుతారన్నది ఆసక్తిగా మారింది. కిందిస్థాయి కేడర్‌లో కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలక్షన్ అబ్జర్వర్‌గా మీనాక్షి నటరాజన్ పనిచేశారు. ఆ సమయంలో పలువురి నేతలను ఆమె దగ్గరి నుంచి పరిశీలించారు. ప్రస్తుతం ఆమెకు రాష్ట్రంలోని పార్టీ కేడర్, సీనియర్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేల గురించి కొంతమేర సమాచారాన్ని ఇప్పటికే సేకరించడంతో పాటు వారి పనితీరును కూడా పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు ఆమె తీసుకుంటారన్న దానిపై కాంగ్రెస్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలను సమర్ధవంతంగా జనాల్లోకి పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయంతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీ, కేడర్‌కు భరోసానివ్వడం తదితర అంశాలపై ఆమె ఫోకస్ పెట్టినట్టుగా సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుకోవడం, రాష్ట్రంలో బిజెపి ఎంపిలు, బిజెపి కేడర్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేలా ఆమె కేడర్‌ను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం మంత్రులు, ఎమ్మెల్యేలు, క్షేత్రస్థాయి కేడర్ మధ్య కొన్ని చోట్ల సమన్వయం లేదని, కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ ఉందని మీనాక్షి నటరాజన్‌కు స్పష్టమైన సమాచారం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. దాని ప్రభావం క్షేత్రస్థాయి కేడర్‌పై స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను సమర్ధవంతంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు కిందిస్థాయి నాయకులు ఆసక్తి చూపడం లేదు. దీంతో మీనాక్షి నటరాజన్ ముందుగా కిందిస్థాయి కేడర్‌పైనే దృష్టి సారించినట్టుగా తెలుస్తోంది. నామినేటెడ్, పార్టీ పదవులపై దృష్టి దీంతోపాటు నామినేటెడ్, పార్టీ పదవులు పంపకం పూర్తిస్థాయిలో జరగలేదు. దానిపై లీడర్లు, కేడర్‌లో ఒకింత అసంతృప్తి వ్యక్తమవుతుంది. గతంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేసిన దీపాదాస్ మున్షీ జిల్లాలో నెలకొన్న విభేదాల గురించి పట్టించుకోలేదని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్ మాత్రం జిల్లాల కేడర్‌లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించేలా వారితో మాట్లాడడం, ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా సీనియర్ నాయకులతో సమావేశమై వారిని సమన్వయ పరిచేలా చర్యలు చేపట్టాలని ఏఐసిసి ఇప్పటికే మీనాక్షి నటరాజన్ దిశానిర్ధేశం చేసినట్టుగా తెలిసింది.అధికారంలోకి వచ్చిన తరువాత మూడో ఇన్‌చార్జ్‌గా13 సెప్టెంబర్ 2020 నుంచి జనవరి 2023 వరకు మాణిక్యం ఠాగూర్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్‌గా పనిచేశారు. ఆ తర్వాత 4 జనవరి 2023 నుంచి 24 డిసెంబర్ 2023 వరకు మాణిక్ రావు ఠాక్రే ఇన్ చార్జ్‌గా పనిచేశారు. ఈ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక డిసెంబర్ 2024 నుంచి 14 ఫిబ్రవరి 2025 వరకు దీపాదాస్ మున్షీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్‌ను ఇన్‌చార్జ్‌గా ఏఐసిసి నియమించింది.

## మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :**తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబో తున్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం. ఇక ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ నాలుగు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. అందుకే వైన్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఆ ఘటనపై సిఎం రేవంత్‌కు ఫోన్ చేసిన రాహుల్‌గాంధీ



**హైదరాబాద్, 23 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంటలోని ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద జరిగిన ప్రమాద ఘటనపై రాహుల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. కార్మికులు సురక్షితంగా బయటకు వచ్చే వరకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి రాహుల్ సూచించారు.ఘటన జరిగిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు ఘటనాస్థలికి వెళ్లారని రాహుల్‌గాంధీతో రేవంత్ తెలిపారు. ఎస్‌డిఆర్ఎఫ్ ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొన సాగుతున్నాయని సిఎం రేవంత్ వివరించారు. మరోవైపు ఎస్ఎల్‌బిసి టన్నెల్లో సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతు న్నాయని సిఎం పేర్కొన్నారు. ఇందులో 24 మందితో కూడిన ఆర్మీ